బ్లూ లెటర్

శ్రీ అయ్యగారి విశ్వేశ్వరరావు B. A.

అయితే మీ ఆఫీసులోనూ వున్నారన్నమాట లేడీ టైపిస్టులు - అంది అద్దంలో సింగారించుకుంటూ అనసూయ.

ఈ రోజుల్లో లేడీ టైపిస్టులకేం కొఱతలే, చాలా ఆఫీసుల్లోవాళ్ళే వున్నారన్నాడు కృష్ణారావు.

అసలు మీ పేరే కృష్ణుడు. ఇంక గోపికలకు లోటుండదులెండి అంది నాలుక కొఱుకుతుంటూ ఆ టక్కరి అనసూయ,

నీలాంటి రాధ వుండగా ఆ టక్కరి గోపికలతో యేంపని నాకు అన్నాడు కృష్ణారావు.

'మగవారినిలా నమ్మరాదే చెలీ' అని కవులు గానం చేశారు. మతిలేక చెప్పారా. ఏమో బాబూ - మగాళ్ళంటేనే నాకు సందేహం! అంది చమత్కారంగా సిసింద్రీ అనసూయ.

అనసూయా! నువ్వు పొరబడుతున్నావ్, మగాడంటే అంత పిచ్చిలోతి అనేనా నీ వూహ. ఆడది కనిపించినంతమాత్రాన ఏదోయిన గిత్తలాగ గిలగిల లాడిపోతాడనేనా నీ అపోహ, అసలు మగాళ్ళని మనస్సు మళ్ళించి - మాయచేసి - మోసాలతో విలాసం చేసేది ఆడాళ్ళు, ఏమంటావ్ - అన్నాడు సీరియస్‌గా కృష్ణారావు.

ఏమీయెరగని ఆడదానికి కామశాస్త్రోపన్యాసాలిచ్చి - హామీలిచ్చి - ఆనందంతో అరచేతి స్వర్గాన్ని చూపిస్తానని అవసరం దీర్చుకొని - అవతలకుపో అనేది మగాళ్ళు. మగపీడ లేకపోతే ఆడదాని ఆరోగ్యం - ఆనందం - ఆయువూ చాలా భద్రంగా వుండేవి - అంది అనసూయ ఆవేశంతో.

ఆడదిలేని మగవాడూ - మగవాడులేని ఆడదీ వట్టి ఎడారి ప్రాయం. ఈ నరనారీ సమ్మేళనమే లేకపోతే బ్రహ్మదేవుని సృష్టికి ఏనాడో ఫుల్‌స్టాప్. నేను గొప్ప - నీవు గొప్ప అనుకోవడం ఎందుకు? సరిపెట్టుకొని - సరదాగా సంసారాన్ని స్వర్గంచేసిన ఆడదే ఆడది - అన్నాడు కృష్టారావు.

అగ్నిసాక్షిగా అందరి ఎదుటా పెళ్లి అనే ప్రాతిపదిక మీద వివాహం చేసుకొని - ఆ యిల్లాలిని గాక తదితర స్త్రీలతో కులికే మగాళ్ళుంటే ఆడది ఆ సంసారాన్ని స్వర్గంచేయగలదా? ఛస్తే చేయలేదు. ఏమంటారు? అంది అనసూయ.

మగాడు తుంటరే అనుకో. అంతమాత్రాన ఆడది ఎందుకు తుంటరికావాలి? చేతనయితే - తెలివివుంటే తనతడాఖాలో భర్తని రైటుమార్గంలోవుంచుకోవాలి - అదే మజా! అన్నాడు కృష్ణారావు

ఇలాంటి వితండవాదాలతో ఆరాత్రి గడచిపోయింది.

అనసూయ - ఆ మర్నాటి ఉదయం కృష్ణారావుకి కాఫీ అందిస్తూ యిలా అంది "మనసు కళ్లెంలేని గుఱ్ఱంలాంటిది. చిక్కపట్టాలినుమండీ" అని రాత్రి ఆ వుపన్యాసం. తెల్లారియీమాట. కృష్ణారావుకి యేమీ బోధపడటంలేదు అనసూయ వరస. వినుగత్తి ఆఖరుకి యిలా అన్నాను, "అనసూయా! నువ్వే మనుకుంటున్నావో కాని - నా మనస్సు నా స్వాధీనంలోనే వుంటుంది - వుంది. నామనస్సుని మార్చగలశక్తి యేదీలేదనుకో. అంతతేలిగ్గా మనసు మార్చుకోవడం మాయింటా వంటాలేదు, అలాంటి రెస్టైలిక్ టెండెన్సీలు మన దగ్గ అసాగవు. అయినా అనసూయా! లోపలయింత కుళ్లు వుంచుకొని అన్యాపదేశంగా దెబ్బలు కొట్టడం ప్రజ్ఞ కాదు. నాలోపం నీకేదైనా తెలిస్తే చెప్పు. తత్క్షణం సవరించుకుంటూ, లేనిపోని అపవాదులు నానెత్తిమీద వెయ్యకు, నీకు పుణ్యంవుంటుంది." అన్నాడు కృష్ణారావు.

మీకు అపకీర్తివస్తే నాకు కాదా? మన కుటుంబానికి కాదా? అలా రానిస్తానా? వూరికే నే అన్నాను. మగవాడు ఆడదానితో ప్రథమపరిచయంలో మర్యాదనీ గౌరవాన్నీ ప్రదర్శిస్తాడు. ఈ మచ్చు మందుతో కామదానులు ఆ అమాయకురాలిని వలలో వేసుకొంటారు. ఆఖరకు వాడిన గులాబీ పెంటమీదకు పోయినట్టుగా వుంటుంది ఆ అమాయిక బ్రతుకు, అంచేతనే అంటున్నాను యే లేడీ టైపిస్టు సహవాసానికీ పోవద్దనీ - గాలి మేడలు కట్టుకోవద్దనీ - అఘాతుపాలు కావద్దనీ - యిలా చెప్పింది అనసూయ.

అనసూయకి యెలా తెలిసింది - నేను ఆ లేడీ టైపిస్టు రోజస్‌తో మాట్లాడుతున్నట్టు. ఆవిడ వదలిన "ప్రథమ పరిచయం" బాణం - నిక్కచ్చిగా నా మీదే. ఆడాళ్లు దేవాంతకులు, ఎలా పని కట్టిందో యీ వాతావరణాన్ని, ఆవిడకూ - నాకూ పరిచయం ప్రబలి - ప్రణయంగామారి - ఆఖరికి విడాకులు అనసూయకిచ్చి - క్రైస్తవమతం పుచ్చుకొని - ప్రణయానికి మతాన్ని బలిదానం చేస్తాననేనా? యీ అనసూయ అనుమానం-యిలా ఆలోచించాడు ఆందోళనతో కృష్ణారావు.

రోజా చలాకీపిల్ల. క్రిస్టియన్ కావచ్చు, ఆ పిల్లని చూస్తే యెందుకు హిందూ పిల్లలు? ఎంత తేజస్సు, ఎంత ఆనందం, ఎంత మర్యాద. అసలు రిజర్వ్‌డుగా! ఆ పిల్ల, ఎంత టైపుచేసినా తీరికగా మాట్లాడితేనా? అవునులే - నాతో స్పెషల్‌గా అంత ఆఫీసులో ప్రత్యేకంగా మాట్లాడితే - మిగతా వాళ్ళు ఆ దృశ్యాన్ని భరించగలరా? మానం ఉభయతారకమైనది, చూడాలి అనుకుంటూ రోజాను తలుచుకుంటూ రాజాలాగే కృష్ణారావు ఆఫీసుకు పోతున్నాడు.

ఆ సాయంత్రం కృష్ణారావుతోపాటు ఆనందరావు కూడా వాళ్ళ యింటికి వచ్చాడు. వీళ్ళిద్దరూ తమ ఆఫీసు గొడవల్ని దర్జాగా చర్చించుకుంటున్నారు. ఎన్నో గొడవలు దొర్లిపోతున్నాయి వారి మాటల ప్రవాహంలో, ఇందులోనే టైపిస్టు రోజా వాలుచూపులూ - కృష్ణారావు మందమతితనం - పనిమీద ధ్యాసలేకపోవడం - యేదైనా కొంచం పనిచేస్తే దానిలో లక్షతప్పులుండడం-ఏదో వంకని కృష్ణారావు రోజా దగ్గఱకుపోవడం - మాట్లాడడానికి రోజా అంత చనువియ్యకపోవడం-యీ విషయాలు కొంచెం గుప్తంగా యింగ్లీషులో సాగిపోతున్నాయి. వెడుతు వెడుతూ ఆనందరావు కృష్ణారావుతో అన్నాడు, "బ్రదర్ - నిన్నుచూస్తే జాలివేస్తోంది. చక్కని భార్యవుంది, మంచి వుద్యోగంచేస్తున్నావ్, అది క్రైస్తవులపిల్ల, ప్రేమకి కులంలేదు, ప్రేమభావం బలమైతే యెంతటికైనా దిగుతుంది. తెస్తుంది. నా మాటవిను. సంసార స్వర్గాన్ని నరకంచెయ్యకు. దూరదృష్టితో వుండు అన్నాడు"

ఇదంతా ఇంగ్లీషులో సాగిందికదా - అనసూయకి తెలుస్తుందా? అనుకున్నాడు అహంకారంతో కృష్ణారావు. మతిపించడానికి - భోజనాలయ్యాక రెండో ఆట సినీమాకి తీసుకొని వెళ్ళాడు భార్యని. ఆ సినీమాహాలులో నడుస్తూన్న చిత్రంకూడ చిత్రంగానేవుంది, కాని అనసూయ ఏదో మాదిరిగావుండటం కృష్ణారావు గ్రహించకపోలేదు. భార్యను బాధపెట్టడం యెందుకని ఆ రోజాధ్యాస మానితేగా? చస్తే మానడు. ఆ వేళ తెల్లారింది. కాఫీలయ్యాయి. రేడియోదగ్గర ఆనందిస్తూ పేపరు చదువుతున్నాడు కృష్ణారావు. చూస్తూండగా ఎనిమిది దాటింది. మొదటి బట్వాడా పోస్టు వచ్చింది. కృష్ణారావుపేరు చదివి ఒక బ్లూ లెటరు యిచ్చాడు పోస్టుమేన్.

(సశేషము)

అన్ని
నొప్పులకు
అమృతాంజనము

బ్లూ లెటర్

శ్రీ అయ్యగారి విశ్వేశ్వరరావు B. A.

(గతసంచిక తరువాయి)

ఎగాదిగా చూశాడు కృష్ణారావు, ఎక్కడినుంచి వచ్చిందండీ అంటూ అనసూయవచ్చి అడుగుతూంది. అదే చూస్తున్నాను. ఇదిగో మన మద్రాసునుంచే లోకలు పోస్టు, అన్నాడు బాహాటంగా కృష్ణారావు. ఎవరండీ వ్రాసింది? అని అడుగుతూండగానే కృష్ణారావు గబగబా ఆ బ్లూకవరునుంచి లోపల వుత్తరాన్ని తీసి చూశాడు. కళ్లు నమ్మలేక పోతున్నాయి. ముత్యాలు మూటకట్టేదస్తూరీ! అమృత గుళికలువంటి మాటలు. పండిన ఫలం! నిజమైన స్వప్నకథ! హద్దులులేని ఆనందం! ఎక్కడున్నదీ తెలియటంలేదు. మనిషి యెదురుగా నుంచుని మాట్లాడుతున్నట్టేవుంది వుత్తరం. వెన్న పూసలాంటి మనసు! ఏమో అనుకున్నానూ! అని ఆ వుత్తరాన్ని అప్రయత్నంగా గుండెకి హత్తుకున్నాడు కృష్ణారావు — పరవశత్వంతో.

అదేవిటండీ - అలావుత్తరాన్ని కౌగలించుకుంటారు? ఆడాళ్లు వ్రాశారా? అని అడిగింది ఆశ్చర్యంగా అనసూయ.

ఆనందం ఒకప్పుడు చాలా ప్రమాదాన్ని చూపెడుతుంది. అనసూయ ఎదురుగుండా వుండగానే యింతపని చేశాను — యేంచెప్పకోను — నా తెలివి అని ‘మమ’ అనుకొని లెంపలువేసుకున్నట్టు బుద్ధి చెప్పుకున్నాడు కృష్ణారావు. ఇంతలోనే మళ్లీ అడిగింది అనసూయ. అదేదయినా రహస్యం వుత్తరమా? అని. అబ్బే - రహస్యానికేముంది. మా ఆఫీసుగాడవలే! యిది! ఒక స్నేహితుడు రాస్తూన్న స్టైలుచూసి — ఆవ్యవహారం తెగిన ధోరణిచూసి - బురదలోంచి బైటపడ్డట్టుంది అనసూయా! అన్నాడు కృష్ణారావు దబాయింపు మాటలతో.

అలాగయితే ఏ వూరి స్నేహితుడండీ యీాయన? అంది మళ్ళీ అనసూయ. అబ్బే - విజయవాడ! అన్నాడు ధపీలుమని, మరి - మద్రాసునుంచి వచ్చిందన్నారుగా యిందాకా - లోకలుపోస్టు అన్నారుకూడా. ఇప్పుడు యిలా అంటున్నారే! నిజంచెప్పండీ! నన్నాడించటం దేనికి! ఇలా యివ్వండి నేనే చూసుకుంటాను - అని అనసూయ అడిగేసరికి కృష్ణారావు కొంచంకంగారు పడి - తనతప్పను కప్పి పుచ్చడానికని విజయవాడ ఫ్రెండుకే - లోకలు పోస్టు! పోతూపోతూ రాసి పోయాడు, అనసూయా — ఆఫీసు విషయాలు ఆడాళ్ళకేందుకు చెప్పం? ఎన్నో రహస్యాలుంటాయి. ఆడదాని నోటిలో నువ్వు గింజకూడా ఆగదుగదా! అని సముదాయించి - భోంచేసి — డ్రస్సువేసుకొని కొండెక్కి పిండికొట్టినట్లు గర్వంతో - కృష్ణారావు ఆఫీసుకు పోతున్నాడు.

అలా ఆనందంగా పోయే కృష్ణారావుని చూసి - తలపంకించి ఒంటివేలును ప్రశ్నార్థకంగా వూపుతూ - యింతేగామగాళ్లు! అని హేళనచేసి - చూద్దాం! అని తానూ సంతోషంగా వంటింట్లోకి పోయింది అనసూయ.

ఆఫీసులో అడుగు పెట్టేసరికి రోజా ముసిముసి నవ్వులతో తన పక్కనుంచే పోవడం కృష్ణారావు కనిపెట్టాడు. తన్నుతానే మరిచి పోయాడు. వుత్తరం అందిందికదూ! అనేసా ఆ ముసిముసి నవ్వుల తాత్పర్యం! అనుకున్నాడు కృష్ణారావు. అతను మాత్రం వూరుకున్నాడా — చిన్న చిరునవ్వు — చిద్విలాసంగా వదిలాడు. ఇదంతా చూస్తున్నారు తోటిగుమాస్తాలు - ద్వేషంతో - రోషంతో!

కృష్ణారావుకి ఆఫీసులో తోచటంలేదు. ఆ బ్లూలెటరుని ఫైల్సులో పెట్టి చదువుతున్నాడు. ప్రతి అక్షరాన్నీ పదిసార్లు చదువుకుంటున్నాడు. లోలోపల మురిసిపోతున్నాడు, రోజా లేఖ రోజా లాగే గుబాళిస్తోంది. మతి పోగొడుతోంది. ఇంకేం చేస్తాడాఫీసులో.

అంతా లంచికి పోయారు. కృష్ణారావు కూడా విడిగా ఒక యిన్లాండు కవరుమీద చలాకీగా వ్రాస్తున్నాడు. పెదిమలుకొరకడం - కనుబొమ్మల్ని మీటడం — ఒక్కొక్కసారి ఆలోచించడం - వంటి దశావతారాల్ని చూపెడుతున్నాడు కృష్ణారావు. మొత్తానికి వుత్తరం పూర్తిచేశాడు. తృప్తిపడ్డాడు. యడ్రస్సు ఎందుకనో కట్ చేసింది — రోజా! అనుకుంటూ గొణుక్కున్నాడు. కాని ఆలోచించి - అదీ ఒక వుపాయమే. రహస్య ప్రేమలేఖల్ని విత్తనాల దశలోనే బహిరంగ పరచడం వివేకం కాదుగదా! అనుకున్నాడు. రోజా C/o పోస్టుమాస్టరు అని యడ్రసు వ్రాసి తానే స్వయంగా పోస్టుచేశాడు.

సాయంత్రం యింటికి వచ్చేసరికి కృష్ణారావు అదోమాదిరిగా వుండడం అనసూయ గ్రహించక పోలేదు. అంతా ఆలోచనమయం. పరధ్యానం. లోలోపల ముసిముసినవ్వులు. ఏదో వ్యక్తపరచలేని తృప్తి. తిండిమీదగాని - తిరుగుడుమీదగాని - వేషభాషలమీదగాని - డెకరేషను మీదగాని అతనికి తహతహ లేదు. అంతా చూస్తూంది అనసూయ.

ఆ రాత్రి అనసూయ చూస్తూంది భర్తను నిద్ర పోతూంటే. కృష్ణారావు కలవరింతలు. అస్తమానం రోజా! రోజా! అనడం. అనసూయ తట్టిలేపింది. ఏమిటండీ కలవరింతలూ మీరూనూ. ఎక్కడైనా దడుసుకున్నారా? అని అడిగింది. చ. ఛా! చిన్న పిల్లాడినా? దడుసుకోవడానికి? గడ్డం మీసం వచ్చిందే — దేవుడు కనికరించలేదుగాని — ముగ్గురు పిల్లల తండ్రిని కావలసిన వాడిని — నేనెందుకు దడుసుకుంటాను — అనసూయా! అన్నాడు. అది కాదండీ — అస్తమానం కలవరించడం. రోజా! రోజా! అనటం ఏవిటో అయోమయంగా వుందండీ! అంది అనసూయ. అదా! యివాళ సాయంత్రం వచ్చేటప్పుడు రోజాలు తెచ్చి నీ సిగని సింగారిద్దామనుకొన్నానులే. ఎక్కడా దొరకలేదు. నిద్ర పోతూ — పోతూ నా "అను"కి రోజాలు తేలేక పోయానే! అనుకున్నాను. పడుకోపోయేటప్పుడు యేమనుకుంటామో — అవేకలలునుమా! ఇంతేందుకు? ఈ రోజాలే ఎలా కలలోకివచ్చాయో చూడు! అని దబాయించాడు అనసూయతో. కాని ఆవిడ మాత్రం నమ్మిందికనకనా. పూకొట్టి పూరుకుంది. కొంచెం నిద్రనాటకం నడిపిస్తూంది అనసూయ. కృష్ణారావుకి మరి నిద్రలేదు. కిటికీలోంచి చూశాడు. నీలాల రింగితో పొంగిపోతున్నాడు చందమామ. నైటుక్వీను సువాసనల్ని కురిపిస్తోంది. దూరాన - ఎవడో తంబురామీటి తత్వగీతిక పాడుతున్నాడు. వెన్నెలరాత్రి - ఎలక్ట్రిక్ దీపాలు ఆరిపోయాయి. కృష్ణారావుకి తోచటంలేదు. రోజాకి బదులు రాశాను. తెల్లారితేగాని అందదు. వెంటనే జాబువ్రాస్తానంది. బ్లూలెటరే వ్రాస్తానంది. ఆనవాలువుంచుకోమంది. ఆవేశపడవద్దంది. అనురాగం వర్ధిల్లాలంది. ఆనందం వర్షించాలంది. అమర ప్రేమ సాధించాలంది! ఎంత సిసింద్రీపిల్ల - అనుకుంటూ కృష్ణారావు టేబిలు దగ్గరకుపోయి-ఆ లెటరుని - ఆ బ్లూలెటరుని తడిచి తడిచి చదువుకుంటున్నాడు. అనసూయ - హఠాత్తుగా లేచి - కృష్ణారావు దగ్గరకు పోయి - ఇదేవిటండీ? యీ నీలిరంగు వుత్తరాన్ని యింతగా చదువుతున్నారు— మరీ చిత్రం - ఏది నన్ను చూడనివ్వండి - అందులో వున్నదేవిటో అసలు? అంది. పెద్ద పెద్ద సమస్యలు గల యీ ఆఫీసు వుత్తరం అంత తేలికగా అర్థం కావటంలేదు అనసూయా! ఒకే మాటకి అనేక అర్థాలువచ్చేటట్లు వ్రాశాడు నామిత్రుడు - వీడిల్లు బంగారంగాను ట్రిపిల్ M.A.లే.కొంచెం ఎనాలిసిస్ సింథసిస్సూచేసి విగ్గతీస్తున్నా అన్నాడు కృష్ణారావు. అనిగదో - తెల్లారాక తీయచ్చు కాని యింక-పడుకోండీ! అంది అనసూయ. తప్పనిసరిగా పవళించారు.

ఆ మర్నాడు కృష్ణారావు ఆతురత యింకా పెరిగింది. ఆఫీసులోనూ అంతే, ఇంట్లోనూ అంతే. తొందరగా తెల్లారాలి. వెంటనే పోస్టురావాలి రోజా ప్రేమ లేఖ అందుకోవాలి. వస్తూ — వస్తూ పోస్టుమాస్టర్ని కలుసుకున్నాడు కృష్ణారావు. ఏవండిసార్ — రోజా C/o పోస్టుమాస్టరు అని వుత్తరాలు వచ్చాయా మీ దగ్గరకు అని అడిగాడు. ఆహాఁ అన్నాడు ఆ పోస్టుమేస్టారు. ఎవరైనావచ్చి డెలివరీ తీసుకున్నారా? సార్? అని వెంటనే అడిగాడు కృష్ణారావు. శ్రీమతి

రోజాగారే వచ్చి స్వయంగా తీసుకున్నారండీ అన్నాడు పోస్టుమేస్టరు. ఎప్పుడు సార్ - తీసుకుంట? అన్నాడు కృష్ణారావు. ఒంటిగంటకు వచ్చి తీసుకున్నారండీ? అన్నాడాయన. కొంపతవ్వింది! ఒంటిగంటకు రోజా ఆఫీసులోనే వుందిగా! ఎలా తీసుకుంది? రోజా పేరు చెప్పి మరెవరైనా తీసుకున్నారా? ఈ బ్రహ్మరహస్యం మా ఆవిడ గ్రహించి అనిడే తీసుకోలేదుకదా! అని అతని మనస్సు ఆలోచనతో - ఆందోళనతో ఉయ్యాల లూగింది. కొంచం మనవిసార్! అన్నాడు కృష్ణారావు పోస్టుమేస్టరితో. ఏవిటది! అన్నాడు ఆయన. ఏమీలేదుసార్ - ఆవిడ ఎలావుంటుందంటారు? అని అడిగాడు కృష్ణారావు. ఎలా వుండటం యేవిటి అచ్చు రోజాలాగేవుంటుంది. అన్నాడు ఆయన. తమరు శ్రీమతి రోజాను ఎఱుగుదురా సార్ అన్నాడు కృష్ణారావు, ఎఱుగుదునండీ - యిలాంటి యడ్రస్సుగల వుత్తరాలు వస్తాయి - భద్రం అని ముందేవచ్చి చెప్పిందండీ! అన్నాడు పోస్టుమేస్టరు. ఇంక ఫరవాలేదు. మన ప్రేమలేఖ భద్రంగానే అంది వుంటుందని ధీమాగా యింటికి వచ్చాడు కృష్ణారావు క్రితంసాయంత్రం. ఆతురతలో ఎదురుచూస్తున్నప్పుడు పనిగట్టుకొని ఆలశ్యం అవుతూంటయి కొన్ని. మనం వెళ్లాల్సిన రైలు లేటయినట్టుగా, గడియారం మాత్రం నిజాయితీగా తొమ్మిదికొట్టింది. పోస్టుమేను వస్తేగా కృష్ణారావుకి అనుమానంవేసింది. కొంపతవ్వి రోజా రక్లెస్‌గా యీ ప్రేమలేఖను తలుపులులేని బీరువాలో వుంచలేదుకదా! అలా వుంచగా ఏ ఘటోత్కచుడూ తలపంకిస్తూ చదవలేదుగదా! అలా బయటపడితే - ప్రణయప్రళయం ఎంతవఱకూ వ్యాపిస్తుంది? అని అనుకోగా వాడిల్లు బంగారంగానూ! పోస్టు అంటూ చక్కావచ్చి బ్లూలెటర్ కృష్ణారావు చేతిలోవుంచి అన్‌పెయిడ్ లెటరు సార్ అంటూ ఆరునయాపైసలు వసూలు చేసుకుపోయాడు. పుట్టి మునిగినట్లు ఉత్తరంచించి కృష్ణారావు చదువుతూండగానే అనసూయతయారు. అమాయకంగా ఆ ఉత్తరంలో లీనం అయిపోయాడు. కృష్ణారావు. డిస్టర్బు చేయకుండా దర్జాగానుంచుని చూస్తుంది ఆ ముఖభావాలను - అముద్రరాలు. ఉత్తరం చదువుతూ కృష్ణారావు చూపే ఆ ఆనంద ప్రకటన చూచి పకపకనవ్వింది అనసూయ. అధ్వానికి అంత మనిషీ అదరీ - ఏమిటా వెకిలినవ్వు! అన్నాడు కృష్ణారావు. అంత ఉడుకుబోతుతనం ఎందుకండీ - యీ బ్లూలెటరు గొడవఏవిటి అని అడిగానా? రోజా విడిచి రోజావస్తున్నాయి! ఏవిటిది? అన్నాను కనక నా? నవ్వురావడంతప్పా? నవ్వితే తప్పా? ఏడుస్తూవుండమంటారా? ఇల్లాలు కలకలలాడుతూంటే యింటికే జయం అంటారుగా! అంది సాగతీస్తూ అనసూయ. సీరియస్‌గా ముఖం పెట్టి! ఆడాళ్ళకేం తెలుస్తాయి ఆఫీసు గొడవలు, పొలిటిక్సు తెగపెరిగి - ఆఫీసంతా అయోమయంలాగ చీకటడవి అయిపోతోంది. యీ ఉత్తరంలో ఏముందో తెలియక అలా నవ్వుతున్నావ్ - అన్నాడు కృష్ణారావు. మొన్నటి బ్లూలెటరులో యేంవుందో - దాని బ్రాటోవరే యిందులో వుంటుందిలెండి - అంది! అనసూయా. అంతేలే! అన్నాడు కృష్ణారావు అప్రయత్నంగా.

అయితేకాని - యిలా చూడండి! అంది అనసూయ. ఏం అన్నాడు కృష్ణారావు. ఏమీ లేదు. ఇవాళ మా ఫ్రెండు పేరంటానికి పిలిచింది. సాయంత్రం ఆరుగంటలకి; నాలుగింటికే యిల్లు బయలుదేరి - మధ్యవారితో మా వదినగారింటికి పోయి పేరంటం ముగించుకొని వచ్చేసరికి రాత్రి ఏడుగంటలవుతుందేమో! యీ రెండో తాళం చెవి మీదగ్గఅవుంచుకుంటారా? అంది అనసూయ.

వెరీగుడ్! అలా చెప్పవేం! నాకూ చిన్నపని వుంది సాయంత్రం. ఇంటికివచ్చేసరికి రాత్రి ఎనిమిది కావచ్చు. అలాంటప్పుడు నువ్వే నాకన్న ఓగంట ముందుగా యింటికి వస్తావ్. మొదటి తాళంచెవీ - రెండోతాళంచెవీ నీదగ్గరేవుంచుకో! అన్నాడు కృష్ణారావు.

అంత ఎనిమిదిదాకా - యేం రాచకార్యాలున్నాయి బాబూ! పెందరాళే రాకూడదూ, ఎక్కడ చూసినా దొంగతనాలుట! అంది అనసూయ.

నీకేం తెలుస్తుంది అనసూయ మగాళ్లగొడవలు. ఇండియాలో యింకా ఆడాళ్లు రిఫార్మ్ కావాలి. మొగుడుతోపాటు ఆడదీ ఆఫీసుకుపోతే ఆర్జనలో వుండే - ఆఫీసుల్లోవుండే అష్టకష్టాలూ అవగాహన అవుతాయి. లెక్కలాడించుకుంటూ ఒక్కడే సంపాదించడం, చక్కగా మిగతావాళ్లు మెక్కడం, కాయకష్టం ఒకళ్లదీ - భోగజీవనం మిగతావాళ్లదీ - యేం చెప్పమంటావ్! అన్నాడు కృష్ణారావు.

సరేలెండి ఆ గొడవలన్నీ నాకెందుకు! అంటూ

అనసూయ వెళ్ళింది. ఫోంచేసేదర్జాగా - కొత్తరకం పోజుతో - పెద్దసైజు ఆనందంతో కృష్ణారావు ఆఫీసుకుపోయాడు. రోజా విశేషంగా చిరునవ్వు బాణంవదిలింది. ఆడవానికే దాసుడయ్యాడు బ్రహ్మదేవుడు, అందుకనే మగాళ్ళనికూడా చాలాగే దాసులు కమ్మన్నాడు. ఆ వాలుచూపులముందు రే యాటంబాంబులు ఆగుతాయి. ఆ సింగారాల సిసింద్రీ ఓరచూపుతో - మందస్మితంతో - ఆ నవ్వీన నవ్వు - చూడడానికి చిన్నదయినా అర్థంతో తాత్పర్యంతో ఎన్నో డిక్షనరీలకు పనిచెబుతుంది - అనుకున్నాడు కృష్ణారావు.

అంతా లంచికిపోయారు. ఫైల్సుమధ్య బ్లూశెటరు. అక్షరాల్ని ఆరాధిస్తూ - ఆనందంగా కృష్ణారావుగారి మానసపతనం. సాయంత్రం ఆరు గంటలకు - త్రిప్లికేను బీచివద్ద సమావేశం, మనసులు విప్పి మాట్లాడుకోవడం, ప్రణయప్రణాళిక తయారు చేసుకోవడం. సుముహూర్తం. ఫలానాచోటు! అని ఆనవాలు! యింకేంకావాలి. తపస్సు ఫలించింది: తమస్సు విడిపోయింది: హాయి! హాయి! అనుకుంటూండగానే చరచరా ఆఫీసు మూతపడే గంటలు సమీపించాయి. మరికొంత సేపటికి తనకన్న ముందు రోజా తనవైపుచూస్తూ వెళిపోయింది. తెలుసునుగా కార్యక్రమం, తానూ ఆఫీసువదిలాడు. వదిలే ముందు పర్సుచూసుకున్నాడు. కొంతడబ్బు స్నేహితుణ్ణిఅడిగి తీసుకున్నాడు. బస్సులోపోతే యిన్సల్టు, ఆటోరిక్షాఅయితే దిందుదర్జావుండదు. బేబిటాక్సీ - యీనాటి కార్యక్రమానికి ఎంతో ఠీవి అనుకున్నాడు. అక్షరాలా బేబీటాక్సీలో త్రిప్లికేను బీచికిపోతున్నాడు కృష్ణారావు. మధ్యలో సెలూనుకి పోయి హెయిర్‌డ్రస్సుచేసుకుని - టాయిలెట్ చేసుకుని - యింకోచోట కారుఆపి మంచి సిల్కుచీర కొన్నాడు. ఫ్లవరు మార్కెట్టులో రోజాని అలంకరించడానికి పెద్ద దండవొకటికొన్నాడు. అత్తరులతో ఘుమఘుమలాడుతూవున్న ఆకృష్ణారావు కొత్త పెళ్ళికొడుకులావున్నాడు. సరిగ్గా రోజాచెప్పిన ఆనవాళ్ళప్రకారం టాక్సీనిపోనిచ్చాడు. మీటరుప్రకారం డబ్బుయిచ్చి టాక్సీని పంపించాడు. సిమెంటు బెంచీనిదులిపి సిగరెట్టువెలిగించి - కూర్చుని అలా సముద్రంవైపు చూస్తున్నాడు. కొత్తఊరిస్తుంది, పాత విసుగెత్తిస్తుంది. విరాగంతో పాతలో జీవితాన్ని పాతచేసుకుంటారు కొంతమంది. నావంటి రసికులు కొత్తతోకలుసుకుంటూంటారిలాగ, భోగంకూడా జాతకబలం అని అనుకుంటూ తలెత్తిచూసేసరికి బ్రదరిన్లా అంటే బావమరిది. గడీవిసింగులు కొడుతున్నాడు ప్రశ్నమీద ప్రశ్నవేసి విసుగెత్తిస్తున్నాడు. రోజా వస్తానన్న టైమయింది: ఈ పిశాచంపోడే. పైగా ఆకళ్ళు చీరమీదకీ-ఆపూలదండమీదకీ పోనిచ్చాడు. పోనిచ్చి వూరుకుంటేగా ఎవరివి? ఎందుకు? అంటున్నాడు! మీదిమీదికివచ్చి ఆచీరనివిప్పి బావుంది-చీర మాచెల్లాయియేదంటాడు! పాపం - కృష్ణారావుకిపెద్ద ఆశాభంగం. ఈఘటం కదిలేటట్టులేదు. బతికించింది రోజా ఆలస్యంచేయడంవల్ల నా పరువు నిలబడింది. అబిడివస్తేనేను-నాపరువూ యీబంగాళాఖాతంలో కుంగినట్టే అనుకుంటున్నాడు కృష్ణారావు, బ్రదరిన్లా వూరుకున్నాడా! తిష్ఠవేసి బాతాఖానీ లంకించుకున్నాడు,రోజా మంచిముహూర్తమే సెలెక్టుచేసింది. వట్టియమగండంకాలం. అయినా కిరస్తానీవాళ్ళకీ రాహుకాలం-యమగండం ఎందుకులే, అనుకుంటూ రోజావస్తానన్న టైముదాటింది. వీడువదలడు, ఏంచేసేదిరా! అనుకుంటున్నాడు కృష్ణారావు. ఈ చీర మాచెల్లెలికేనా! చాలాబావుంది సుమా! వెలయెంత! అంటూ బ్రదరిన్లా బాతాఖానీ బ్రహ్మాండంగా పొడిగించాడు. కృష్ణారావుకి తలనొప్పి హెచ్చుతూంది. తానొకటితలిస్తే దైవం యింకొకటి తలుస్తాడంటారు యింతే. ఈ కీచకుణ్ణి, నన్నుచూసి రోజా యింకేంవస్తుంది! అని డీలాపడ్డాడు కృష్ణారావు. ఉపాయంతో పీడిపీడ తప్పించుకోవాలని కృష్ణారావుయత్నం. బావా! అలావెళ్ళి ఒకటిన్ సిగరెట్టుపెట్టి తెచ్చిపెడుదూ అని కృష్ణారావు రూపాయనోటు యిచ్చాడు బావకి. బావ అలా పోగానే కృష్ణారావు ఆసిమెంటు బెంచీవదలి యెక్కడికో పోతున్నాడు. బావవచ్చేసరికి అక్కడలేడు కృష్ణారావు. బావమాత్రం తక్కువా! అంతాగాలించి ఆఖరుకు కృష్ణారావుని పట్టుకున్నాడు. మళ్ళీ అక్కడా ఆరంభించాడు బావ తన బాతాఖానీ. కాని ఖూనీగావుంది కృష్ణారావుకి.

దూరాన్నుంచి వస్తోంది ఒక వయ్యారిభామ. అచ్చు రోజాలాగేవుంది. బీచ్ లైట్లు వెలుగుతున్నాయి - ఫేలయిన విద్యార్థి ముఖంలాగ. ముఖం కనిపించకపోయినా - అందాలు చిందే ఆ సింగారం - ఆనడక ఆట్టూకూ . టీకుచూసి - వెరీగుడ్ ! రోజానిక్నలే- యివి అని అనందిస్తూ - ఓసారి బావవైపుచూసి ఆవదంతాగిన ముఖంపెట్టాడు కృష్ణారావు. బావకూడా ముఖంముట్లించి నోరుతెలవేశాడు. ఆసుందరి

పెషావరు స్పీడుతో వస్తోంది. ముఖం కిసిదలా వుంది. చలాకీతనం పరుగులెడుతోంది. ఆవిడ కృష్ణారావు వైపే వస్తోంది. బావ గొంతుకమార్చి – ఆవిడ ఎవరు యిలావస్తోంది! నీకోసమా – నాకోసమా? అన్నాడు. ఆవిడ రమ్మని తప్పట్లుకొట్టి సైగచేస్తోంది. కృష్ణారావునే వుద్దేశించి. ఈ బాపతు సాహాసం కోపమా యీ బిచికిగావడం – యీ చీరలుకొనడం. యీ పూలమాలలు పట్టుకోవడం! చెబుతానుండు మాచ్చెల్లెలితో అన్నాడు. బావ అవసరమైతే అయిదు రూపాయలివిగో తీసుకో – అల్లరిమాత్రం చేయకు – బావపుకదూ అన్నాడు. కృష్ణారావు. తెగతప్పట్లు కొడుతూ – దబ్బున రమ్మంటుంది ఆనిసింద్రీ: లంచం అంటే నాకు డోకు. లంచగొండితనాన్ని కూకటి వ్రేళ్ళతో నిర్మూలనం చేయడానికి సి. ఐ. డి లకు మనం బలం. అవినీతిని అరికట్టడం నాకు ఆనందం. అన్నాడు బావ. ఆవిడ తిప్పట్లుకొడుతూంది. వీడు చెప్పినమాటవినడు. చిక్కు గావుంది. చొరవచేసి కృష్ణారావు ఆవిడ్డిదగ్గరకు పోతున్నాడు – చీరతో – పూలమాలతో! బావా! బావా! అంటూ వెన్నంటాడు బ్రదరిన్లా. ఆవేశంతో – అకిసిదలా – ఆవిడ మెడలో పూలమాలవేశాడు కృష్ణారావు. వెరీగుడ్ అని తప్పట్లు చరిచాడు, వెనకాతలేవచ్చి బ్రదరిన్లా. చప్పున – చీరను చేతిలో వుంచాడు కృష్ణారావు. యేమనుకోకు రోజా! ఇది ప్రథమ పరిచయసమయంలో నా బహుమానం – అని కృష్ణారావు అంటూంటే – రోజా! ఎవరు రోజా! అని బ్రదరిన్లా అంటూంటే – అది బ్లూలెటరు రోజా! నీకేం తెలుస్తుంది అన్నయ్యా – అని ఆ ఆడ గొంతుక. ఆఁ ఎవరునువ్వు? యిలా వెలుతురులోకిరా! అన్నాడు కృష్ణారావు. అరే! మా అనసూయ! యెలావచ్చింది? అన్నాడు బ్రదరిన్లా.

అందరం చీకటిలోంచి వెలుతురులోకి పోదాం రండి! అంది అనసూయ. ఇన్నేళ్లువచ్చి యిదేంపని! అన్నట్టు కురకురమాశాడు బావ. వేసినదండ అలాగే వుంది. కొత్తచీర ధగధగ మెరుస్తూంది. అదో మాదిరిగా కృష్ణారావు అగాధంగా ఆలోచిస్తున్నాడు. ఫరవాలేదండీ! బాధపడకండీ! అంది అనసూయ. బేబీటాక్సీలో ముగ్గురూ యిల్లుచేరుకున్నారు. ఎందుకు బావా! యిదవుతావ్! అని బ్రదరిన్లా ఓదార్చాడు. రాత్రి నిద్రపోలేదు కృష్ణారావు. మర్నాడు ఆఫీసుకు పోయాడు, ఆదేసమయంలో రోజా "పెళ్లిపిలుపు" శుభలేఖల్ని అందిస్తూ తప్పకరండి నాపెళ్ళికి అంటూంది. అంటూనే కృష్ణారావుకికూడా యిచ్చింది. బ్లూలెటర్ మాట అడిగి యిందేంపని అందామనుకొన్నాడు. కాని వీలుచిక్కలేదు. తిరిగి సాయంత్రం యింటికిపోయేసరికి – కృష్ణారావు తండ్రి యీజీచైరులో వున్నాడు. డ్రమెటిక్ పోజులుపెడుతున్నాడు బ్రదరిన్లా.

మీ అబ్బాయిగారి ప్రణయలేఖలు అంటూ ఉత్తరాలకట్ట తెచ్చి దగ్గరవుంచింది అనసూయ. కన్నీటిచుక్కలు ముత్యాలలాగ పడుతున్నాయి, కృష్ణారావు తెల్లబోయిచూస్తున్నాడు యిదంతా? బ్లూలెటరు తెచ్చిన భూకంపం అనుకొని తన ప్రళయప్రణయాన్ని తలుచుకొని తన అపరాధాన్ని గుర్తించి లెంపలు వేసుకున్నాడు కృష్ణారావు ఆ బాత్ రూమ్‌లో.

కందిపోయిన ముఖంతో – వచ్చేకోపాన్ని మింగుతూ ఆ ముసలితండ్రి – కొడుకునుచూచి – ఏమిట్రా! అబ్బాయీ! పుచ్చపువ్వులాంటి వంశానికి మచ్చ తెస్తావుట్రా? ముదివయస్సులో వున్న నన్ను ముప్పుల్లో ముంచుతావా? యిదేనా నీచదువులసారం? అని కోపించి – కొడుకు చెయ్యిపట్టుకొని బేరుమన్నాడు ఆ వృద్ధమూర్తి.

నాన్నా! క్షమించు. బాధపడకు. ఇదితుదిసారం. ఇలాంటిది నాశరీరంలో ప్రాణం వున్నంతకాలం జరగదు. నీకు అశాంతి కలిగించినందుకు మన్నించు నాన్నా. గతాన్ని మరిచిపో, నన్ను క్షమించు నాన్నా! అన్నాడు దీనంగా కృష్ణారావు.

బాధపడకండి మామగారూ అంది అనసూయ – ఆ బ్లూలెటర్లను అగ్గిపుల్లతో అంటిస్తూ.

కటకరసాయనం

బాహ్య, అంతర్గత మూలవ్యాధి చికిత్సకు దివ్యౌషధము. ఇందులో ప్రమాదకరమైనట్టియు, అలవాటుకలుగజేయు ఓషధులేవియు చేరియుండలేదు. రుచికరంగాను, సులభముగా సేవించుట కనువుగానున్నది. వివరములకు:

కేసరి కుటీరం ప్రైవేటు లిమిటెడ్

మద్రాసు – 14.